GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595


# క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
## తెలంగాణ జిల్లాలు
గురువారం 19 -06-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్





## లక్షల అభిమానులు ఉన్న కోమటిరెడ్డికి..

# మంత్రి పదవిలో మొండి చెయ్యి దేనికి

### క్రేజ్ తగ్గని నేతకు అధిష్టానం చిన్న చూపు తగదు

- సవాల్లు చేసి భరిలో దిగితే తట్టుకునే శక్తి ఎవరికుంది..!?
- రాష్ట్రంలో రాజగోపాల్ రెడ్డికి లక్షల్లో అభిమానులు..
- పార్టీ మనుగడ లేని సమయంలో రాష్ట్రంలో ఆయనే క్రియాశీలకం..
- పేదలకు పెన్నిదిగా మార్చిన సుశీలమ్మ ఫౌండేషన్.
- సొంత సంపాదనతో వేల మందికి ఆసరగా ఆయన హస్తం.
- ప్రజలే దేవుళ్లుగా భావించే నేతకు మంత్రి పదవితో మరింత చేరువ..
- మంత్రి పదవి రాలేదన్న కారణంతో ఆందోళనలో అభిమానులు..

2లో



**క్రైమ్ మిర్రర్ నల్లగొండ ప్రతినిధి:** ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేస్తూ, అలుపెరుగని నేత కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రావాలని అభిమానులు ఆందోళన భాట పట్టారు. మునుగోడు నియోజకవర్గంలోనే కాదు రాష్ట్ర వ్యాప్తంగా ఆయనకు అభిమానుల కొదవే లేదని చెప్పుకోవచ్చు. అడుగు పెడితే చుట్టూ

## కొలను శంకర్ రెడ్డికి శుభాకాంక్షల వెల్లువ

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్)** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ సింగిల్ విండో చైర్మన్ కొలను శంకర్ రెడ్డి జన్మదిన వేడుకలు బాలాపూర్ లోని తన నివాసంలో ఘనంగా నిర్వహించారు. శంకర్ రెడ్డి జన్మదిన సందర్భంగా అభిమానులు, భాజపా నాయకులు, మీర్పేట్ బడంగ్పేట్ కార్పొరేషన్ చెందిన భాజపా నాయకులతోపాటు పెద్ద ఎత్తున శంకర్ రెడ్డి నివాసానికి చేరుకొని శాలువాతో సన్మానించి పూల గుచ్ఛంతో శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.




## ఎయిర్‌పోర్టులో బాంబ్ ఉందంటూ..

**బేగంపేట విమానాశ్రయానికి బెదిరింపు కాల్**

**పోలీసులు, మిలటరీ, డిజాస్టర్ ఫోర్స్‌తో విస్తృత తనిఖీలు**

**బాంబ్ దొరకకపోవడంతో ఫేక్‌కాల్‌గా నిర్ధారించిన అధికారులు**

బేగంపేట, జూన్ 18: బేగంపేట విమానాశ్రయానికి బుధవారం ఉదయం ఓ గుర్తుతెలియని అగంతుకుడి నుంచి బాంబు బెదిరింపు కాల్, మెయిల్ వచ్చింది. అప్రమత్తమైన బేగంపేట పోలీసులు.. మిలటరీతో కలిసి హుటాహుటిన ఎయిర్‌పోర్ట్‌కు చేరుకొని బాంబ్, డాగ్ స్కాడ్‌తో విమానాశ్రయంలో తనిఖీలు చేపట్టారు. ఓకొద్దిసేపటికి డిజాస్టర్ ఫోర్స్ కూడా విమానాశ్రయానికి చేరుకున్నారు. విస్తృత తనిఖీలు చేసిన అనంతరం ఎక్కడా బాంబు ఆచూకీ లభించలేదు.




## ఫ్రెండ్ రిక్వెస్ట్ పెట్టి.. హనీ ట్రాప్‌చేసి..

**మహిళ పేరుతో ఫేస్‌బుక్‌లో చాటింగ్‌చేసి రిటైర్డ్ ఉద్యోగికి వల..**

**రూ.38.73లక్షలు కాజేసిన సైబర్ నేరగాళ్లు**






## లక్షల అభిమానులు ఉన్న కోమటిరెడ్డికి..

# మంత్రి పదవిలో మొండి చెయ్యి దేనికి.

అభిమానులతో జాతరే సాగే కోమటిరెడ్డికి, మంత్రి పదవి ద్వారా ప్రజలకు మరింత చేరువ అవుతారని ప్రజలు భావిస్తున్నారు. కుండ బద్దలు కొట్టే ఆయన విధానం, అన్యాయం అంటే తెలియని ఆ నేతను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గుర్తించాలని యువత కోరుతున్నారు. పార్టీలతో సంబంధం లేకుండా పోటీ చేస్తే, ఆయనను "డీ" కొట్టడం కష్టమే. తెలంగాణ రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలోనైనా పోటీ చేసే సత్తా ఉన్న కోమటిరెడ్డికి మంత్రి పదవి ఇవ్వకపోవడంపై నియోజకవర్గ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తల్లి సుశీలమ్మ ఫౌండేషన్ తో, పేదలను కడుపులో పెట్టుకున్న రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని అభిమానులు, ప్రజలు అధిష్టానాన్ని కోరుతున్నారు. ఇప్పటికే రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రాలేదని ఆత్మహుతికి పాల్పడ్డారు నియోజకవర్గంలోని యువత. అన్నా అంటే నేనున్నా అంటూ ప్రజల్లో మెదిలే ఆయనకు, పదవిపై అశేమి లేనప్పటికీ, ప్రజల శ్రేయస్సు కోసమైనా ఆయనకు మంత్రి పదవి ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికి ఆయన ఇండిపెండెంట్ గా పోటీ చేసినా, ఆయన అభిమానులు చాలు అవతలి వ్యక్తిని చిత్తుగా ఓడిస్తారని గట్టి ప్రచారం ఉన్నది. లక్షలో అభిమానులు ఉన్న రాజగోపాల్ రెడ్డికి నేడు మంత్రి పదవి సవాల్లుగా మారింది. తన రాజనామాతో రాష్ట్ర ప్రభుత్వాన్ని, దేశ రాజకీయాన్ని మునుగోడులో నిలబెట్టాడని, ప్రభుత్వమే దిగి వచ్చినా ఆయన క్రేజ్ ను ఏమాత్రం దెబ్బ తియ్యలేదని, అది రాజగోపాల్ రెడ్డి దమ్ము అంటూ అభిమానులు ఇప్పటికి చెప్పుకుంటారు. కడు బీద ప్రజలను చూస్తే మనసు కరిగే రాజన్నకు మంత్రి పదవి ఇస్తే, ఫ్లోరోసిస్ ప్రభావిత మునుగోడును, సస్యశ్యామలం చెయ్యడమే కాకుండా రాష్ట్ర ప్రజలకు కూడా ఆయన సేవలు అవసరమే అంటున్నారు రాజకీయ అనుభవజ్ఞులు. ఆయన ఏ మీటింగ్ పెట్టినా ఇసుక రాలని జనం రావటం ఆయనకే సొంతమని నేటికీ చెప్పుకోవచ్చు. నియోజకవర్గంలో ఇప్పటికే ఎన్నో అభివృద్ధి పనులకు పురుడు పోసిన రాజగోపాల్ రెడ్డికి, జనం నిరాజనాలు పలుకుతున్నారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని సవాలు చేసి గెలిపించుకున్న ఘనత రాజన్నకే సొంతమంటున్నారు భువనగిరి పార్లమెంట్ పరిధి ప్రజలు. నిత్యం జనాలలో తిరుగుతూ, ప్రజా సమస్యలపై ప్రతిరోజు సమీక్షించే గొప్ప మనసుగల నేత కోమటిరెడ్డి. తన పరిధిలోని రిజర్వాయర్ లను త్వరిగతన పూర్తి చేసేలా, రైతన్నకు త్వరలోనే మంచి జరగాలనే ఉద్దేశ్యంతో, సమయం ఉన్న ప్రతిసారి ఇరిగేషన్ అధికారులతో సమీక్షలు నిర్వహించి దిశా నిర్దేశం చేస్తారు ఎమ్మెల్యే రాజన్న. రైతులకు ఇబ్బంది జరగకుండా రెవెన్యూ అధికారులతో, విద్యుత్ అధికారులతో తరచూ మాట్లాడుతూ, సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నారు. మంచి నీటి సరఫరా, విద్యా, వైద్య, అధికారులతో మాట్లాడి త్వరిగతన సమస్యల పరిష్కారానికి ముందడుగు వేస్తున్నారు. తప్పు చేస్తే తన కార్యకర్తలను సైతం క్షమించని ఆ నేతను రాష్ట్రంలో గుర్తుపట్టని వారు లేరనే చెప్పుకోవాలి. అధికారులను తన స్వంత లాభం కోసం ఏమాత్రం ఇబ్బంది పెట్టడని, స్థానిక అధికారులు చెప్పుకుంటారు. నిత్యం రైతన్నల గురించి, ప్రజా క్షేమం గురించి ఆలోచించే మహా నేతకు మంత్రి పదవితో పట్టం కట్టాలని కోరుతున్నారు ప్రజలు. కోమటిరెడ్డి బ్రదర్స్ కి రాష్ట్రంలో పెట్టిందే పేరని, ప్రజా సేవా, పేదలను ఆదుకోవడమే వారి నైజమని ప్రతి ఒక్కరిలో నానుడి. మనసున్న మా రాజన్నకి మంత్రి పదవి రావాలని దేవుడిని ప్రార్దించే వారు లెక్కలేరనే చెప్పుకోవాలి. ప్రజల అభిష్టం మేరకు రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని అధిష్టానాన్ని కోరుతున్నారు మునుగోడు ప్రజలు.





# ఫ్రెండ్ రిక్వెస్ట్ పెట్టి..
# హనీ ట్రాప్‌చేసి..

నగరానికి చెందిన ఓ విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి(75)ని సైబర్ నేరగాళ్లు హనీ ట్రాప్‌చేసి రూ.38.73లక్షలు కాజేశారు. వివరాల్లోకి వెళ్తే.. ఈ సంవత్సరం మొదట్లో వృద్ధుడికి ఫేస్‌బుక్‌లో ఓ మహిళ పేరుతో ఫ్రెండ్ రిక్వెస్ట్ వచ్చింది. అతను యాక్సెప్ట్ చేయగా..ఆ మహిళ అతనితో చాటింగ్ చేసింది. తమ తండ్రి వదిలేశాడని, తల్లి టైలర్ అని పరిచయం చేసుకుంది. తనకు చాటింగ్ చేసేందుకు వైఫై సదుపాయం కల్పించాలని అతనికి కేబుల్ ఆపరేటర్ నంబర్ ఇచ్చింది. వెంటనే అతను.. కేబుల్ ఆపరేటర్ నంబర్‌కు ఫోన్‌చేసి రూ.10వేలు పంపాడు. ఆ తర్వాత ఆ మహిళ నుంచి ఫేస్‌బుక్‌లో ఎలాంటి స్పందన రాలేదు. దీంతో ఆ విశ్రాంత ఉద్యోగి .. కేబుల్ ఆపరేటర్‌తో చాటింగ్ చేయగా ఆమె జబ్బు పడిందని చెప్పగా.. రూ.10లక్షలు పంపాడు. ఆ తర్వాత తన క్రెడిట్ కార్డు నుంచి మరో రూ.2.65 లక్షలు పంపించాడు. కొన్నిరోజుల తర్వాత ఆ మహిళ దుబాయ్ వెళ్లిపోయిందని, ఆమె కాంటాక్ట్స్ ఏమీలేవని చెప్పాడు. అయితే.. తన తల్లి, సోదరి మీతోతో మాట్లాడాలనుకుంటున్నారని కేబుల్ ఆపరేటర్ చెప్పారు. ఆ తర్వాత వారి ఫేస్‌బుక్ ఖాతాల నుంచి అతనికి రిక్వెస్ట్ రావడంతో వారితో చాటింగ్ చేశాడు. కొన్ని రోజుల తర్వాత లైంగిక పరమైన అంశాలపై చాటింగ్ చేసుకున్నారు.

## హైందవశక్తి తెలంగాణా రాష్ట్ర-సేవా విభాగం ఆధ్వర్యంలో వస్త్రాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించిన హైందవశక్తి



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** హైందవశక్తి తెలంగాణా రాష్ట్ర-సేవా విభాగం ఆధ్వర్యంలో, వ్యవస్థాపక అధ్యక్షులు శేడింబి. ప్రసాద్ సారధ్యంలో, తెలంగాణా రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, సరూర్ నగర్ లోని అమ్మ అనాధాశ్రమం లో ఉంటున్న వృద్దులకు వస్త్రాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దాతల సహాయ సహకారాలతో మున్ముందు ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించాలని "హైందవశక్తి" ఆశిస్తున్నది. ఈ సందర్భంగా మాకు తమ సహాయ సహకారాలు అందించిన దాతలందరికీ మన "హైందవశక్తి" ప్రత్యేక కృతజ్ఞతా భివందనాలు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించటంలో కీలక పాత్ర పోషించిన "హైందవశక్తి" ఫుల్ టైమర్ మెండి.స్వప్న ట్రాన్సిలేటర్ మెండి.పంకజ్ కృష్ణ కృషి ఎంతైనా అభినందనీయం.

## మాదకద్రవ్యాలపై అవగహన

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మునుగోడు మండల పరిధిలోని పలివెల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యములో మాదక ద్రవ్యాల పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఏ ఎస్సై కలిల్ పాల్గొని అవగాహన కల్పించారు..పాఠశాల, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# దాతల సహకారంతో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేద్దాం: డి ఈ ఓ

**సంస్థాన్ నారాయణపుర్, (క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండల కేంద్రంలో రిలయబుల్ ట్రస్టు లాంటి దాతల సహకారంతో ప్రభుత్వ బడులను చదువులమ్మ ఒడిగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని జిల్లా విద్యాశాఖ అధికారి కే. సత్యనారాయణ తెలిపారు. హైదరాబాదుకు చెందిన రిలయబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంస్థాన్ నారాయణపుర్ లోని జెడ్పి బాలికల బాలుర ఉన్నత పాఠశాలల 340 మంది విద్యార్థులకు రూ 3.50 లక్షల విలువైన స్కూల్ కిట్స్ ను యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాశాఖ అధికారి కే సత్యనారాయణ చేతుల మీదుగా రిలయబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ తుపాకుల రవి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి కే. సత్యనారాయణ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాలలోనీ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు దాతల సహకారంతో ఇంకా అత్యధిక ప్రామాణికమైన విద్యను అందించవచ్చునని అన్నారు. ప్రభుత్వ బడులను చదువులమ్మ ఒడి గా మార్చాలన్నదే ప్రభుత్వ సంకల్పం అని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు తరగతి గదిలోనే తీర్చిదిద్దు పడుతుందని, ఉత్తమ విద్యార్థులు దేశానికి ఎంతో అవసరమని అన్నారు. విద్యార్థులకు విద్యుత్ తో పాటు క్రమశిక్షణ నైతిక విలువలు నేర్పాలని ఉపాధ్యాయులకు సూచించారు. దాత రిలయబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ తుపాకుల రవిని శాలువాతో ఘనంగా సన్మానించారు.

**పేద విద్యార్థులకు ట్రస్టు సహకారం: రవి**

రిలయబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టి తుపాకుల రవి మాట్లాడుతూ, బీదరికంలో ఉన్న విద్యార్థులను ప్రోత్సహించడమే తమ ట్రస్టు లక్ష్యం అని అన్నారు. తాను మానవసేవయే భగవంతుని సేవగా భావిస్తానని తెలిపారు. క్రమశిక్షణతో, అంకిత భావంతో చదువుకొని రేపటి తరానికి మార్గదర్శకులు కావాలని అన్నారు. పట్టణ




ప్రాంతాలలో కన్నా పల్లెల్లో చదువుతున్న విద్యార్థులకు పట్టుదల ఎక్కువ అని పేర్కొన్నారు. మండల అభివృద్ధి అధికారి కే. ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులు విశ్రమించకుండా శ్రమించాలని, చక్కటి జ్ఞాపకశక్తిని పెంపొందించుకోవాలని అన్నారు. మండల విద్యాశాఖ అధికారి జి. శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రజల, దాతల సహకారంతో నాణ్యమైన విద్యను అందించడానికి ప్రభుత్వ పాఠశాలలు కృషి చేస్తున్నాయని అన్నారు. సాహితీవేత్త బడుగు శ్రీరాములు మాట్లాడుతూ, విద్యార్థులు ప్రశ్నించే తత్వమును అలవర్చుకోవాలని, గురువులను గౌరవించాలనీ, దేశభక్తిని అలవర్చుకోవాలని, సౌశీల్యమును పెంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్తు బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉష, జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, ఉదయ, కేజీబీవీ ఎస్ ఓ శివరంజని, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పర్నే శివారెడ్డి, సుక్క సుదర్శన్, ఆముదాల పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ గుర్తింపు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

**ప్రైవేటు స్కూల్ యాజమాన్యం ఏడి(డిఈఓ) కి వినతిపత్రం అందజేత**

**యాదాద్రి భువనగిరి క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా: యాదగిరిగుట్ట పట్టణ మరియు మండలంలోని ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల యాజమాన్యం యాదాద్రి భువనగిరి జిల్లా డి ఈ ఓ కార్యాలయం లో ఏడి ప్రశాంత్ రెడ్డి ని కలిసి యాదగిరిగుట్ట పట్టణంలో ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా హైదరాబాద్ డిఫెన్స్ అకాడమీ అని బోర్డు పెట్టి విద్యార్థులను చేర్చుకుంటున్నారని, వారికి ఎలాంటి ప్రారంభ అనుమతి లేదని,దీనివలన విద్యార్థులు వారి విద్యా సంవత్సరంను కోల్పోవడం జరుగుతుందని,ఎలాంటి అనుమతి లేక నడుపుతున్న విద్యా సంస్థలు మీద కఠిన చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం మాట్లాడుతూ తల్లిదండ్రులు కూడా నూతనంగా స్థాపించబడిన విద్యాసంస్థలను అనుమతి ఉందా లేదా అని చూసి పిల్లలను



చేర్పించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాంరెడ్డి విజ్ఞాన్ హై స్కూల్ , జి.భాస్కర్ గౌడ్ శ్రీ విద్యానికేతన్ హై స్కూల్, ఎం.దుర్గాప్రసాద్ శ్రీ గౌతమ్ హై స్కూల్ ,ఎస్. ప్రభాకర్ రెడ్డి. విజ్ఞాన్ హై స్కూల్ వంగపల్లి ,జి. శ్రావణ్ కుమార్ ప్రగతి స్కూల్, ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన విద్యా కమిషన్ మెంబర్ జోత్స్న శివారెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని బడంగ్ పేట్ నిర్మాణంలో ఉన్న పాఠశాలను సందర్శించిన తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ మెంబర్ జోత్స్న శివారెడ్డి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి. గత నెలలో త్వరగా పాఠశాల నిర్మాణాన్ని పూర్తిచేసి ఈ విద్యా సంవత్సరానికి



అందుబాటులోకి తేవాలని విద్యా కమిషన్ దృష్టికి మాజీ మేయర్ తీసుకెళ్లడంతో విద్యా కమిషన్ మెంబర్ సందర్శించారు. అలాగే ఒకే చోట ఉన్న డిగ్రీ, పాలిటెక్నిక్ కాలేజీల విద్యార్థులు, సిబ్బంది పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. బడంగ్ పేట్ లోని ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల మరియు పాలిటెక్నిక్ కళాశాల, డిగ్రీ కళాశాలను సందర్శించి సిబ్బంది నుండి వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో కృష్ణయ్య, మాజీ కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నాయకులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, గట్టు బాలకృష్ణ, బొల్లపల్లి కుమార్, సుర్ణగంటి విజయ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చంద్రయ్యకు నివాళులర్పించిన సిపిఎం నాయకులు



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** కమ్యూనిష్టులకు త్యాగాలు,నిర్బంధాలు, కష్టాలు కొత్త కాదని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ అన్నారు.చిట్యాల మండలం చిన్న కాపర్తి గ్రామంలో బుధవారం నాడు సిపిఎం నాయకులు కా, ఈరమళ్ళ చంద్రయ్య స్మారక స్థూపంను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు.చిన్నకాపర్తి గ్రామంలో సిపిఎం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన చంద్రయ్య, పై ఇతర పార్టీల వారు పెట్టిన తప్పుడు కేసులకు నెలరోజుల పాటు జైలు కి వెళ్ళాల్సి వచ్చిందని, చంద్రయ్య మరణం పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు.చంద్రయ్య సేవలకు గుర్తింపుగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు స్మారక స్థూపం నిర్మించడం పట్ల అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు ఐతరాజు నర్సింహా, కత్తుల లింగస్వామి,కోనేటి రాములు, మహిళా సంఘం మండల అధ్యక్షురాలు రుద్రారపు పార్వతమ్మ, సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి వీరమళ్ళ వెంకటేశం, నాయకులు రూపని ఇద్దయ్య, శిరసు హన్మయ్య,రుద్రారపు బిక్షం, లోడే విష్ణుమూర్తి,దేశపాక సైదులు, మామిడి గణేష్, విష్ణుమూర్తి, ముత్తయ్య శంకరయ్య, బొడ్డు నర్సింహా, మెట్టు అంజయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘర్షణ కేసులో నేరస్థులకు రిమాండ్

**నూతనకల్(క్రైమ్ మిర్రర్):** ఘర్షణ కేసులో మండల పరిధిలోని యడవెల్లికి చెందిన 5 గురిని రిమాండ్ పంపినట్లు నూతనకల్ ఎస్ఐ కాస ప్రవీణ్ కుమార్ తెలిపారు.వివరాలలోకి వెళ్తే మండల పరిధిలోని ఎడవల్లి గ్రామానికి బొడ్డు సైదులు,వనం రాజు, పిట్టల కృష్ణ,బొడ్డు రాజు నెళ్లుట్ల సైదులు ఘర్షణ కేసులో కోర్టుకు గైహాజరు కావడంతో తుంగతుర్తి జడ్జ్ నాన్ బెయిలబుల్ వారెంట్ ఇవ్వగా నేరస్థులని నూతనకల్ పోలీస్ పట్టుకొని కోర్టు లో హాజరు పరిచారు.న్యాయమూర్తి ఆదేశాలతో గైర్హాజరు ఐన 5గురిని జైలు కు పంపామని ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు.





## ఆధునిక విద్య మంచి భవిష్యత్తుకు పునాది : ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్)** :ఆధునిక పద్ధతుల్లో విద్యాబోధన ఏర్పాట్లతో విద్యార్థుల భవిష్యత్తుకు మంచి పునాదిని ఏర్పడుతుందని మాజీమంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ పాఠశాల మరియు జూనియర్ కళాశాలను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సాన్నిహితంగా మాట్లాడిన ఎమ్మెల్యే వారి అభిప్రాయాలు, అవసరాలు తెలుసుకున్నారు. విద్యా ప్రమాణాలపై ఆసక్తి చూపుతూ, ఉపాధ్యాయులతో కలిసి శిక్షణా విధానాలపై సమీక్ష నిర్వహించారు. అనంతరం నంది హిల్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన షార్ప్ కిడ్స్ ప్రీజోన్ స్కూల్ ను ఎమ్మెల్యే ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రా రెడ్డి మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు నిర్మాణానికి బలమైన పునాది వేయాలన్న సంకల్పంతో ఈ స్కూల్ను ఆధునిక పద్ధతుల్లో ప్రారంభించడం హర్షనీయమని, ప్రతీ విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని, అందులో భాగంగానే ఇలాంటి పాఠశాలలు ఓ సానుకూల మార్పుకు దోహదపడతాయని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సంస్థ నిర్వాహకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నను కలిసిన టీఆర్ఆర్ఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అమృత

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** హైదరాబాద్ బోడుప్పల్ లో క్యూ న్యూస్ ఆఫీసులో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ని బుధవారం మర్యాద పూర్వకంగా కలిసిన తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు షాబాద్ అమృత , టిఆర్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతూరి రవి, రాష్ట్ర ఉపాధ్యక్షులు అక్కెనపల్లి గణేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వైనాల లింగన్న , టీఆర్ఆర్ఎస్ జనగామ జిల్లా ఉపాధ్యక్షులు ఐతరాజు రాజు ,రజక సీనియర్ నాయకులు శంకర్ పల్లి బాల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.



# కమిషనర్ తీరుపై భాజపా నేతల ఆగ్రహం

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బడంగ్పేట్ మున్సిపల్ కార్యాలయంలో దేశ ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటాన్ని తొలగించడం, బీజేపీ నాయకులు ప్రశ్నించిన తర్వాత మళ్లీ పెట్టడం బాధాకరమని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు స్వయంగా కమిషనర్ కి ప్రధాని మోదీ చిత్రపటాన్ని అందించారు. తొలుత దాన్ని కార్యాలయంలో పెట్టి, కొంతమంది రాజకీయ నేతల ఒత్తిడికి భయపడి తీసివేయడం ఏమిటని మళ్లీ మేము ప్రశ్నించినప్పుడు మాత్రమే తిరిగి పెట్టడం వాళ్ల అసలైన స్వభావాన్ని చూపిస్తోందని ఆయన విమర్శించారు. దేశ ప్రధానిని అవమానించే కమిషనర్ కి పదవిలో ఉండే అర్హత లేదని ఇది ఫోటో విషయం కాదని ఇది దేశ గౌరవానికి తూట్లు పొడిచే చర్యగా ఆయన పేర్కొన్నారు. బీజేపీ దీన్ని తీవ్రంగా ఖండిస్తోంది. ప్రజల గౌరవాన్ని దూషించే ఈ తీరును ఎంతమాత్రం సహించదని రామకృష్ణారెడ్డి హెచ్చరించారు.



# సర్కారు బడులో మెరుగైన విద్య...!

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య...!
- చించల్ పేట్ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, దుస్తులు పంపిణీ...!

**క్రైమ్ మిర్రర్ / వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకువచ్చి పేద,మధ్య తరగతి విద్యార్థులు మెరుగైన విద్యనందించడం జరుగుతుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు.బుధవారం వికారాబాద్ జిల్లా నవాబుపేట మండలం చించల్ పేట్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పాండు ఆధ్వర్యంలో విద్యారులకు ఏకరూప దుస్తులు,పుస్తలకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,నోట్ పుస్తకాలు,ఏక రూప దుస్తులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య అనేది తరగని ఆస్తి అని, పిల్లల్ని చదివిస్తే ఆ కుటుంబం బాగుపడుతుందని చెప్పారు.తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదివించి ఆర్థికభారాన్ని తగ్గించుకోవాలని సూచించారు.అదే విధంగా విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పిన విధంగా మంచిగా చదువుకొని పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన విద్యార్థులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో పి ఎస్ సి ఎస్ చైర్మన్ రామ్ రెడ్డి,ఏఎంసీ చైర్మన్ రాథోడ్ గీత సింగ్, మాజీ ఎంపీటీసీ ఎక్బాల్, నాయకులు రవీందర్ రెడ్డి, ప్రభాకర్,ఉపాధ్యాయులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.



# ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి కి వినతిపత్రం

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** పరిపాలన సౌలభ్యం ప్రజలకు త్వరితగతిన అందించే సేవలను దృష్టిలో పెట్టుకొని పెద్దకాపర్తి గ్రామంలో ఎంపీటీసీ స్థానాలను పెంచాలని మాజీ ఏఎంసీ చైర్మన్ కాటం వెంకటేశం అన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి కి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో 7500 పైబడి జనాభా 4400 పైగా ఓటర్ల సంఖ్య ఉన్నదని ఇప్పుడున్న ఒక్క ఎంపిటిసి స్థానంతో ప్రజలకు కావలసిన సేవలను త్వరితగతిన అందించడం ఇబ్బందిగా ఉన్నదని పరిపాలన వికేంద్రీకరణ కోసం మరొక ఎంపీటీసీ స్థానం అవసరం ఉన్నది కాబట్టి జనాభా ఓటర్ల ప్రాతిపదికన మరొక ఎంపిటిసి స్థానాన్ని ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కోరారు. కాటం వెంట పెద్దకాపర్తి ఉపసర్పంచ్ రాచమల్ల జానయ్య, సాగర్ల నాగరాజు యాదవ్, అద్దెల లింగారెడ్డి, ఆవుల సుందర్ తదితరులున్నారు.



# శ్రీ పాప నాశేశ్వరా దేవాలయంలో ఘనంగా శ్రీ రుద్రా చండీ హోమం

- ప్రత్యేక పూజలు నిర్వహించిన మున్నూరుకాపు మహాసభ కాచిగూడ అధ్యక్షులు పిల్లి శ్రీనివాసరావు

**కూకట్ పల్లి, జూన్ 18 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోగల ఐడియల్ రంగదాముము చెరువు రోడ్ లో ఉన్న శ్రీ పాప నాశేశ్వరా దేవాలయంలో జరుగుతున్న శ్రీ రుద్ర చండి హోమం, పూర్ణాహుతి కార్యక్రమానికి గుడి పెద్దల ఆహ్వానం మేరకు తెలంగాణ మున్నూరు కాపు మహాసభ కాచిగూడ అధ్యక్షులు పిల్లి శ్రీనివాస్ రావు, మాజీ కార్పొరేటర్ పగుడాల బాబు రావు, సప్పిడి భాస్కర్, సప్పిడి వెంకటేష్, తూము విజయ్, పందిరి సాయిరాం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.





## మంత్రి గడ్డం వివేక్ ను మర్యాదపూర్వకంగా కలిసిన సంస్కృతి ఎవెన్యూ జనరల్ సెక్రటరీ కే శ్రీనివాస్

**కుత్బుల్లాపూర్, జూన్ 18 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇటీవల తెలంగాణ రాష్ట్ర భూగర్భ గనులు, కార్మిక, ఉపాధి కల్పన, ఫ్యాక్టరీస్ శాఖ మంత్రిగా డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామిని నియమించిన సంగతి విధితమే. బుధవారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు వినుకొండ శ్రీధర్ పటేల్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, గాజుల రామారావు డివిజన్ పరిధిలోగల సంస్కృతి ఎవెన్యూ జనరల్ సెక్రటరీ కూరుకొండ శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర భూగర్భ గనులు, కార్మిక, ఉపాధి కల్పన, ఫ్యాక్టరీస్ శాఖ మంత్రిగా డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి పదవి బాధ్యతలు స్వీకరించిన శుభ సందర్భంగా హైదరాబాద్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో వారి ఛాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రుద్ర, బాలరాజ్, కే నరేందర్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## గడ్డం వివేక్ రాజకీయంగా మరెన్నో ఉన్నత పదవులను అధిరోహించాలి

**రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఉనుకొండ శ్రీధర్ పటేల్**

**కూకట్ పల్లి, జూన్ 18 (క్రైమ్ మిర్రర్) :** డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి కాంగ్రెస్ పార్టీలో రాజకీయంగా మరెన్నో ఉన్నత పదవులను అధిరోహించాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, కూకట్ పల్లి డివిజన్ ఏరియా కమిటీ మెంబర్ శ్రీధర్ పటేల్ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర మైన్స్, కార్మిక శాఖ మంత్రి గా బాధ్యతలు స్వీకరించిన గడ్డం వివేక్ వెంకట స్వామి కి ఆయన కార్యాలయంలో ఉనుకొండ శ్రీధర్ పటేల్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు శ్రీధర్ పటేల్ మాట్లాడుతూ రాష్ట్ర మంత్రిగా పదవి బాధ్యతలు తీసుకున్న వెంకటస్వామి కి శుభాకాంక్షలు తెలియజేస్తూ నా దృష్టికి వచ్చిన కార్మికుల సమస్యల పట్ల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని, మంత్రి దృష్టికి తీసుకెళ్లి వారి యొక్క సమస్యలను పరిష్కరించే బాధ్యతను తీసుకుంటానని అన్నారు.



# గంజాయితో అడ్డంగా దొరికిన వైద్యుడు...!

**పోలీస్ వాహనా తనిఖీల్లో బయపడ్డ కలకాలం రేపిన వైనం...!**

**వివరాలు తెలిపిన వికారాబాద్ పట్టణ సీఐ భీమ్ కుమార్...!**

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన ఓ వైద్యుడు గంజాయితో అడ్డంగా దొరికిపోయాడు. ఈ సంఘటన బుధవారం వికారాబాద్‌లో కలకలం రేపింది.వికారాబాద్ సీఐ భీమ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం సాయంత్రం సాధారణ తనిఖీలలో భాగంగా వాహనాల తనిఖీలు చేస్తుండగా ఓ ఫార్చ్యూన్ వాహనంలో 65 గ్రాముల గంజాయి దొరికింది.పోలీసులు వాహనాన్ని తనిఖీ చేస్తుండగా కారులో అనుమానాస్పదంగా ఒక బ్లాక్ కవర్ కనిపించడంతో దాన్ని ఎస్సై పరిశీలించగా అందులో గంజాయి ఉన్నట్లు తెలిసింది.గంజాయితో డాక్టర్ పట్టుబడడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ భీమ్ కుమార్ మీడియాకు వెల్లడించారు. ఇదిలా ఉంటే సదరు డాక్టర్ పై ఇప్పటికే అనేక ఫిర్యాదులు వచ్చినట్లు తెలుస్తుంది. చిన్న పిల్లలకు వైద్యం అందించాల్సిన దేవుడు లాంటి ఆ డాక్టర్ గంజాయి



మత్తులో ఊగిపోతూ.. కొన్ని సందర్భాల్లో గంజాయి మత్తులో ఇష్టం వచ్చినట్లుగా మందులు రాస్తూ.. రోగం ఒకటైతే వైద్యం ఒకటి ఇచ్చి అనేక మంది చిన్నారులు,గర్భిణీల అనారోగ్యానికి కారణం అయ్యాడని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సదరు డాక్టర్ పై చర్యలు తీసుకొని హాస్పిటల్ సీజ్ చేయడంతో పాటు ఆయన లైసెన్స్ ను క్యాన్సిల్ చేయాలని బాధితులు కోరుతున్నారు.

# నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ చేయలేని బీజేపీ నేతలకు విమర్శలు చేసే అర్హత లేదు

**కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నేత గాదె శివచౌదరి**

**కూకట్ పల్లి, జూన్ 18 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ ప్రజలు చెల్లించే పన్నుల ద్వారా వచ్చిన ఆదాయంలో కొంత భాగాన్ని కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలకే తిరిగి ఇవ్వడం తెలిసిందేనని, ఈ విషయాన్ని కేంద్ర మంత్రి, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ తెలుసుకోవాలని కూకట్‌పల్లి యువ కాంగ్రెస్ నాయకుడు గాదె శివచౌదరి సూచించారు. తెలంగాణకు కేంద్ర బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించడం లేదని, ఆ విషయాన్ని పార్లమెంటులో బండి సంజయ్ ప్రశ్నించాలని కోరారు. పేదలకు తెలంగాణలో సున్న బియ్యం పథకం కేంద్ర సహాయంతోనో లేదో ప్రశ్నించకండి. దేశంలో బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడా కూడా సన్న బియ్యం పంపిణీ జరగడం లేదు. ఇది బీజేపీకి చెందిన రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యమేనని ఆయన విమర్శించారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి అద్వర్యం కాంగ్రెస్ సర్కారు సన్న బియ్యం పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తోందని అన్నారు. ఇది పేదలపై గల ప్రేమను, సంక్షేమంపై కాంగ్రెస్ ప్రభుత్వ నిబద్ధతను చూపించే ఉదాహరణ. బీజేపీ నాయకులు ఇలాంటి ధైర్యవంతమైన నిర్ణయాలు తీసుకోలేకపోతే, కాంగ్రెస్‌పై విమర్శలు చేయడం అనవసరం



అన్నారు. మేమే పంచుతున్నామని చెప్పడమే కాదు నిజంగా పంచగల గుణం ఉండాలి. మాటలు కాదు, చేతల్లో విశ్వాసం ఉండాలి అంటూ బీజేపీపై శివ చౌదరి విమర్శలు గుప్పించారు.

# కూకట్ పల్లి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

**రెవెన్యూ మంత్రి శ్రీనివాసరెడ్డి కి వినతి పత్రం అందించిన బండి రమేష్**

**కూకట్ పల్లి, జూన్ 18 (క్రైమ్ మిర్రర్) :** నియోజకవర్గ సమస్యల పరిష్కార%శీ% కోసమై టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ రెవెన్యూ మంత్రి శ్రీనివాసరెడ్డి, హౌసింగ్ బోర్డ్ ఎండి గౌతమ్ ను బుధవారం వారి కార్యాలయాల్లో కలిశారు. ప్రధానంగా నియోజకవర్గ పరిధిలోని కెపిహెచ్బి కాలనీ గృహ సముదాయాల రిజిస్ట్రేషన్లు ఎప్పటినుంచో పెండింగ్ ఉండడాన్ని రమేష్ వారి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్థానిక నివాసుల సౌకర్యార్థం వాటిని రిజిస్ట్రేషన్ చేయాలని సూచించారు. ఈ సమస్యల పరిష్కారం కోసం హై లెవెల్ కమిటీని నియమించాలని వారిని రమేష్ కోరారు. హౌసింగ్ బోర్డు ఇళ్ళు లబ్ధిదారులకు కేటాయించి సంవత్సరాలు గడిచినా ఇప్పటికీ రిజిస్ట్రేషన్స్ కాకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. 630 అల్పాదాయ వర్గాల గృహాలతోపాటు, 270 సంపూర్ణ గృహాలు హిందూ ప్రాజెక్టులోని విల్లాలు, ఫ్లాట్స్, మంజీరా ఫ్లాట్స్ కేవలం చిన్న చిన్న కారణాలతో రిజిస్ట్రేషన్స్ ఆగిపోయాయన్నారు. అలాగే జేఎన్టీయూ పక్కన ఉన్న సాయి నగర్ ప్లాట్స్ రిజిస్ట్రేషన్ చిడ్కో ప్రాజెక్ట్ విషయంలోనూ త్వరితగతిన నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. ఈ మేరకు వారికి వినతిపత్రం సమర్పించారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు తగు సూచనలు ఇచ్చినట్లు రమేష్ పేర్కొన్నారు.



# టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్ కి శుభాకాంక్షలు

- మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసిన కూకట్ పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య, కార్యవర్గ సభ్యులు.
- అనంతరం కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ స్థలము, భవన నిర్మాణం కొరకు వినతి పత్రం అందజేత

**కూకట్ పల్లి, జూన్ 18 (క్రైమ్ మిర్రర్) :** టీపీసీసీ ఉపాధ్యక్షుడిగా నియమితులైన కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్ ని కూకట్ పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య, కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ స్థలము భవన నిర్మాణం కొరకు కాంగ్రెస్ పార్టీ కూకట్ పల్లి ఇంచార్జ్ బండి రమేష్ ని కూకట్ పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య, కార్యవర్గం కమిటీ సభ్యులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య మాట్లాడుతూ కూకట్ పల్లి నియోజకవర్గంలో ప్రెస్ క్లబ్ స్థలము, భవనం లేక ప్రింట్ అండ్ ఎలెక్ట్రానిక్ మీడియా విలేకరులు ప్రెస్ మీట్లు, యూనియన్ మీటింగులు, సమస్యల గురించి చర్చించుకుందామంటే సరైన షెల్టర్ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలియజేశారు. ఇక్కడ విలేకరుల ఐక్యతా లోపమో మరి ఇంకేదైన కారణమో ఇప్పటి వరకు ఏ విలేకరి ప్రెస్ క్లబ్ కొరకు ఆలోచన చేయలేదు. అలాగే విలేకరులను సంఘటితం చేయలేక పోయారని ఆయన వివరించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై స్పందిస్తూ సమాజ హితం కోసం పనిచేసే జర్నలిస్టుల



కోసం ప్రెస్ క్లబ్ ను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు చేయించుకుని, జర్నలిస్టులకు అందుబాటులోకి వెంటనే తీసుకువస్తానని, అలాగే జర్నలిస్టులందరికీ సమాజంలో గౌరవప్రదంగా జీవించేలా చర్యలూ తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ నిర్మాణానికి తమ వంతు కృషి చేస్తామని సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు (జివిఆర్), ఏఎంసీ చైర్మన్ పుష్ప రెడ్డి, పిడికిడి గోపాల చౌదరి, కూకట్ పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ కోశాధికారి పుట్టి నగేష్, జాయింట్ సెక్రెటరీ నాగుల అంజిబాబు, సుజాత, సభ్యులు శైలజ, అనిల్ కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# దేశ చరిత్రలో అధికార దుర్వినియోగానికి పాల్పడింది కేసీఆర్ కుటుంబం

- తెలంగాణ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించింది కేసీఆర్, కేటిఆర్, హరీష్ రావులే
- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

**కూకట్ పల్లి, జూన్ 18 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ రాష్ట్రాన్ని ప్రస్తుత పట్టించింది కేసీఆర్ కేటీఆర్ హరీష్ రావు లేనని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం మండిపడ్డారు. బుధవారం గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఫార్ములా ఈ- కార్ రేసులో అడ్డంగా బుక్కైన కేటీఆర్ ఇప్పుడు ఎన్నికేసులైనా పెట్టుకోండి, జైలుకైనా వెళ్లడానికి సిద్ధం అని కేటిఆర్ అంటున్నారు. ఏసీబీ అడిగే ప్రశ్నలకు జవాబు చెప్పలేక నీళ్లు నములుతున్నకేటీఆర్! ఫార్ములా రేసు పేరుతో కోట్లు దొబ్బినవ్, జైలుకు వెళ్లక తప్పదు. మీరు ఏమైనా స్వాతంత్ర్య సమరయోధుడివా కేటిఆర్? మీరు అవినీతి చేస్తే, కేసులు వస్తాయ్, ఇవి లొట్టపీసు కేసులు కావు. ఇప్పుడు బావ-బామ్మర్దులతో కలిసి లొట్టపీసు కేసులకు చుచ్చు పోసుకుంటున్నారు అని ధ్వజమెత్తారు. కేటిఆర్ పేరు ఇకపై లొట్టపీసు కేటిఆర్ గా పిలవాలి అన్నారు. ఫార్ములా ఈ కార్ రేస్ స్కాంలో నేను అడిగాకే అరవింద్ కుమార్ డబ్బులు ట్రాన్స్ఫర్ చేశారని కేటిఆర్ అంటున్నారు. విచారణకు వస్తే చుచ్చు పోసుకుంటున్నారు. ఏసీబీ అధికారులకు సెల్ఫోన్లు ఇచ్చి నిజాయితీ నిరూపించుకోవాలి అన్నారు. దోచుకుని దబాయిస్తామంటే కుదరదు కేటీఆర్, కాంగ్రెస్ పార్టీ లేకుంటే మీకు పుట్టగతులే ఉండేవి కావు, కాంగ్రెస్ చేసిన మేలును మరిచారు. తెలంగాణ ప్రజల ధనాన్ని దోచుకున్న దొంగలు మీరు. రేవంత్ రెడ్డి పై వేసిన కేసులన్నీ ఆయన ఒక్కడే ఎదుర్కొన్నాడు. ఇప్పుడు సన్యాసి పరిపాలన సాగిస్తున్నది రేవంత్ రెడ్డి అని కేటీఆర్ వ్యాక్యాలు చేస్తున్నారు. వాస్తవానికి అసలైన 'సన్యాసులు' కేసీఆర్, కేటిఆర్, హరీష్ రావులే అని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ దుర్మార్గమైన చర్య, ఇతరుల హక్కులు హరించే ధైర్యం మీకు ఎవరు ఇచ్చారు? 15 రోజుల్లో 618 లీడర్ల ఫోన్లను ట్యాప్ చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం..! ఇది ప్రజాస్వామ్యమా..? ఇది గోప్యత హక్కుల మీద దాడికాదా..? కేటీఆర్..ఇలాంటి చిల్లర పనులు చేయాలని ఆలోచన ఎలా వచ్చింది మీకు? అధికారంలో ఉండగా మీరు చేసింది అభివృద్ధి కాదు, ఓటమిని భయపడి రాజకీయ కుట్రలు. తెలంగాణ సమాజం మీ దుర్బుద్ధిని ఎప్పటికీ క్షమించదు. ఇప్పటికే ప్రజలు బుద్ధి చెప్పేశారు. ఇంకెన్ని పాపాలు బయట పడతాయో చూడాలి అన్నారు. దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తుందని కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు ఎన్నోసార్లు చెప్పాడు కానీ అది అభివృద్ధి వైపు కాదు వీళ్ళు చేసిన అరాచకాల వైపు అని ఇప్పుడు అర్థమైంది. పదేళ్ల మీ అవినీతి, అరాచకాలు, దాడులు, దౌరన్యాలు, సెటిల్మెంట్లు ఒక ఎత్తైతే. పోలీస్ మాఫియా, ఫోన్ ట్యాపింగ్, బెదిరింపులు, అక్రమ కేసులు, బలవంతపు పార్టీ ఫండింగులు మరో ఎత్తు. అభివృద్ధిలో, ప్రజా సంపాదన సృష్టిలో ముందు వరసలో ఉండాల్సిన రాష్ట్రం ఈరోజు మీ వల్ల బజారులో నిలబడింది. నాటి రాచరిక వ్యవస్థలను తలదాన్నేలా కల్వకుంట్ల రాచరిక వ్యవస్థను ఏర్పాటు చేయడం మీ కుటుంబానికే సాధ్యమైంది. 2023 ఎన్నికలకు ముందు దాదాపు 650 మంది సినీ, రాజకీయ, వ్యాపార ప్రముఖులు ఫోన్లు ట్యాప్ అయ్యాయి. ఫోన్లు ట్యాప్ చేసి ప్రతిపక్ష నేతలు మాత్రమే కాదు..సొంత పార్టీ మహిళల వ్యక్తిగత సంభాషణలు సైతం విన్నారు అని అన్నారు. దేశ చరిత్రలో మునుపెన్నడూ లేని అధికార దుర్వినియోగానికి కేసీఆర్ ఫ్యామిలీ పాల్పడినట్లుగా దేశవ్యాప్తంగా చర్చ జరుగుతుంది అన్నారు. అలాగే కాంగ్రెస్ శ్రేణులు ఎవరైనా నేతలు మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా అధ్యక్షులు వచ్చినప్పుడు, కేవలం కాంగ్రెస్ కండువాలు మాత్రమే కప్పాలి అని, రామరాజు కాటన్, దేవాలయాల్లో కప్పే కండువాలు రాజకీయ వేదికపై పెట్టొద్దు అని మనది వందేళ్ల చరిత్ర ఉన్న కండువా దాన్ని మనం గౌరవించాలి అని మనపై జరుగుతున్నవి రాజకీయ దాడులే ప్రతి కార్యకర్త గుర్తుంచుకోవాలని కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.





# తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 58 ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు

**కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు**

**సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు చిత్రపటాలకు పాలాభిషేకం చేసి సంబరాలు జరుపుకున్న ఎన్ ఎస్ యు ఐ**

**కుత్బుల్లాపూర్, జూన్ 18 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో నీళ్ళు, నిధులు, నియామకాలు అనే ఆకాంక్షతో ఏ విధంగా అయితే పోరాడి తెలంగాణ తెచ్చుకున్నామో, అదే తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు అడుగులు వేసేలా నేడు ప్రజా ప్రభుత్వం కొనసాగుతుంది. అందుకు ఉదాహరణనే నేడు విద్యా వ్యవస్థను బాగు చేసేందుకు కంకణం కట్టుకొని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 58 ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను నెలకొల్పి బడుగు, బలహీన వర్గాల పిల్లలకు కార్పొరేట్ విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నందుకు ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో విద్యార్థుల తరపున సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలుపుతూ టపాకులు పేలుస్తూ, స్వీట్లు పంపిణీ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు చిత్రపటాలకు పాలాభిషేకం చేసి సంబరాలు జరుపుకున్న ఎన్ ఎస్ యు ఐ విభాగానికి చెందిన జాతీయ కోఆర్డినేటర్ మన్నె జీవన్, తెలంగాణ రాష్ట్ర నాయకుడు గొల్ల జాన్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కుందన్ యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వర్ధన్, రాష్ట్ర కార్యదర్శి శివ కార్తిబాద్, జీవన్ రాథోడ్, నాయకులు పాల్గొన్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్ మాట్లాడుతూ బంగారు తెలంగాణగా మారుస్తామని ఆనాడు ప్రగల్భాలు పలికిన కేసీఆర్ ఏనాడు కూడా పేద విద్యార్థుల పక్షాన ఆలోచించలేదని, నేడు సీఎం రేవంత్ రెడ్డి, మహేష్ గౌడ్ ఇద్దరు కూడా బడుగు, బలహీన వర్గాల పిల్లలకు కార్పొరేట్ విద్యను అందించేందుకు కంకణం బద్దులైనారని అన్నారు. నాడు పిల్లలకు ఆహారం, కిట్స్ కూడా పంపిణీ చేయలేని ప్రభుత్వం, నేడు ప్రజా పాలనాలో భాగంగా సీఎం పేద పిల్లల కోసం 58 ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను కేటాయించారు. ఎంతోమంది విద్యార్థుల ఆత్మబలిదానాల త్యాగంతోనే తెలంగాణ రాష్ట్ర సాధించాంమని, అదే నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి వారిగి సన్నబియ్యం, కిట్స్, బుక్స్ పంపిణీకి చర్యలు తీసుకుంటున్నారు. పాఠశాల విద్యార్థుల తరపున ఎన్ఎస్ యుఐ ఆధ్వర్యంలో సీఎం, టీపీసీసీ అధ్యక్షుడి కి ధన్యవాదాలు తెలిపారు.

# ఆస్పత్రిని నిర్మించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**కూకట్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



**కూకట్ పల్లి, జూన్ 18 (క్రైమ్ మిర్రర్) :** నియోజకవర్గంలోని కెపిహెచ్బిలో గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నిధులు మంజూరైన 100 పడకల ఆసుపత్రికి ఇప్పటివరకు నిర్మించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు కెపిహెచ్బి డివిజన్ లోని పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించి అధికారులతో సమీక్షించారు. ముందుగా ఐదో ఫేస్ వద్ద, మలేషియన్ టౌన్షిప్ ప్రాంతంలో డ్రైనేజ్ సమస్యను ప్రజలు ఎమ్మెల్యే మాధవరం కృష్ణరావు దృష్టికి తీసుకురాగా ఇరుపక్షాల వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా డ్రైనేజ్ సమస్యను పరిష్కరించాలని ఏమైనా ఇబ్బందు ఉన్న ఎడల నన్ను సంప్రదించాలని, తగిన నిధులు కేటాయిస్తామని పనులు వెంటనే పూర్తి చేయాలని సూచించారు. అనంతరం గత రెండేళ్ల క్రితం 100 పడకల ఆసుపత్రి కొరకు శంకుస్థాపన చేసిన ప్రాంతాన్ని పరిశీలించి నిధులు మంజూరైనా కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఉపయోగపడే ఆసుపత్రి నిర్మించడం లో జాప్యం వహిస్తున్నారని, నిరుపేదలకు ఉపయోగపడే విధంగా ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఆనాటి మంత్రి హరీష్ రావు చేతుల మీదగా ఇక్కడ శంకుస్థాపన చేసుకున్నామని, కానీ నేటికీ ఒక్క అంగుళం కూడా పని మొదలుపెట్టలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం రమ్య గ్రౌండ్ వద్ద పాఠశాల పనులను పర్యవేక్షించారు. నిరుపేదలకు ఉపయోగపడే పనులు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అలసత్వానికి ఉదాహరణే ఈ పాఠశాల నిర్మాణ జాప్యం అని ఆవేదన వ్యక్తం చేశారు. హౌసింగ్ బోర్డ్ నుంచి ఎటువంటి అభ్యంతరం లేకపోయినా పనులు చేపట్టడానికి ప్రభుత్వం, కలెక్టర్ ఎందుకు మీనమేషాలు లెక్కిస్తున్నారని దయచేసి ప్రజలకు ఉపయోగపడే పనులు చేయండి అని వేడుకున్నారు. అనంతరం వార్డ్ ఆఫీసు నందు నిర్వహించిన అసోసియేషన్ సభ్యులు, అధికారుల సమీక్ష సమావేశంలో అసోసియేషన్ సభ్యులు అందించిన వినతి పత్రాలను స్వీకరించి ఎక్కడికక్కడ ప్రజలకు ఇబ్బంది లేకుండా సమస్యలు పరిష్కరించాలని, అలాగే ఇప్పటికే కేపీహెచ్బీబి డివిజన్లో అనేక పార్కులు నిర్మించుకున్నామని కొన్ని నిర్వహణ లోపం వల్ల ఓపెన్ జిమ్ము, చిన్నపిల్లలు ఆడుకునే పరికరాలు దెబ్బతిన్నాయని అవి ఎందుకు ప్రత్యక్షంగా వెళ్లి పరిశీలించడం లేదని దయచేసి వాటిని కాపాడండి అని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కోఆర్డినేటర్ సతీష్ అరోరా, డివిజన్ అధక్షులు కృష్ణారెడ్డి, రాజేష్ అన్ని విభాగాల అధికారులు, అసోసియేషన్ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



## రోడ్ అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయండి : సుభాన్ యాదవ్

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** నాదర్గుల్ నుండి గాంధీనగర్ వరకు రోడ్డు అభివృద్ధికి నిధులు కేటాయించిన కూడా పనుల్లో వేగవంతం లేదని అంతే కాకుండా తాత్కాలిక పనులతో కాకుండా నాణ్యతతో శాశ్వత పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్కు వినతిపత్రం అందించి మహేశ్వరం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లపు సుభాన్ యాధవ్. బడంగ్పేట్ కార్పొరేషన్ లోని నాదర్గుల్ నుండి గాంధీనగర్ వరకు రోడ్ అభివృద్ధి పనులు నిలిచిపోవడంతో ఈ ప్రాంతం గుండా ప్రయాణించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రోడ్లపై గుంతలతో రాత్రి సమయాల్లో ప్రయాణించే ప్రయాణికులు గాయాల పాలవుతున్నారని, అధికారులు వెంటనే రోడ్డు అభివృద్ధి పనులకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ కోరామని సుబాన్ యాదవ్ తెలిపారు.ద

## మానసిక వికలాంగుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన “హైందవశక్తి”

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** “హైందవశక్తి” తెలంగాణ రాష్ట్ర సేవా విభాగం ఆధ్వర్యంలో వ్యవస్థాపక అధ్యక్షులు శిడింబి ప్రసాద్ సారధ్యంలో తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా, వనస్థలిపురంలోని మానసిక వికలాంగుల ఆశ్రమంలో హైందవశక్తి గ్రూపు సభ్యులైన బొమ్మిడి దుర్గాప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా, ఆయన ఆర్థిక సహకారంతో ఆశ్రమంలో ఉంటున్న మానసిక వికలాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దాతల సహాయ సహకారాలతో మున్ముందు ఇలాంటి సేవా కార్యక్రమాలను నిర్వహించాలని హైందవశక్తి ఆశిస్తున్నది. ఈ సందర్భంగా మాకు తమ సహాయ సహకారాలు అందించిన దాతలు అందరికీ మన హైందవశక్తి ప్రత్యేక కృతజ్ఞతాభివందనాలు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడంలో కీలకపాత్ర పోషించిన హైందవశక్తి ఫుల్ టైమర్ స్వప్న ట్రాన్స్లేటర్ నుండి పంకజ్ కృష్ణ కృషి ఎంతైనా అభినందనీయం.



# అమెరికా కాన్సస్ స్టేట్ యూనివర్సిటీతో వర్సిటీ అవగాహన ఒప్పందం



**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం అమెరికాలోని కాన్సస్ స్టేట్ యూనివర్సిటీతో ఎంతో కాలంగా ఉన్న సత్సంబంధాలను 12 ఏళ్ల విరామం తరువాత తిరిగి పునరుద్ధరించుకుంది. కాన్సస్ విశ్వవిద్యాలయం ప్రముఖ ప్రొఫెసర్, పంట పరిశోధనా సంస్థ సంచాలకులు ప్రొఫెసర్ వి.వరప్రసాద్, పీజేటీఏయూ ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య ఈమేరకు పరిపాలన భవనంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఒప్పంద పత్రాలను పరస్పరం మార్చుకున్నారు. ఈ సందర్భంగా అల్దాస్ జానయ్య మాట్లాడుతూ 1946లో ప్రస్తుత వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏర్పాటైన సమయంలో కాన్సస్ విశ్వవిద్యాలయం సహకరించిందని వివరించారు. అదే విధంగా 70 ఏళ్ల క్రితం రాజేంద్రనగర్లోని వ్యవసాయ కళాశాల, వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని 17 మంది ప్రొఫెసర్లకు పీహెచ్డి చేసే అవకాశం కల్పించిమానవ వనరుల అభివృద్ధికి సాయం చేసిందని జానయ్య తెలిపారు. పునరుద్ధరించుకున్న ఒప్పందం ప్రకారం ఇటీవల పీజేటీఏయూ లో ఏర్పాటుచేసిన డిజిటల్ వ్యవసాయ కేంద్రం, సహజ వనరులు, పర్యావరణ కేంద్రానికి సంబంధించిన పరిశోధనాంశాలకు కాన్సస్ విశ్వవిద్యాలయం పూర్తి సహకారం అందిస్తుందని జానయ్య వివరించారు. కృత్రిమ మేధస్సుతో కూడిన సాంకేతిక పరిజ్ఞానాభివృద్ధికి సహకరిస్తుందన్నారు. ఇందులో భాగంగా పీజేటీఏయూ యూసీ, పీజీ, విద్యార్థులకి, విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలకి 3 నుండి 6 నెలల్లో ఆయా రంగాల్లో శిక్షణ అందించడానికి కాన్సస్ విశ్వవిద్యాలయం అంగీకరించిందని జానయ్య పేర్కొన్నారు. అదేవిధంగా త్వరలోపీజేటీఏయూ విద్యార్థులు, ప్రొఫెసర్లు, శాస్త్రవేత్తలకి అధునాతన సాగు పద్ధతులు, పరిజ్ఞానంపై ప్రత్యేక శిక్షణ ఇవ్వవలసిందిగా ఉపకులపతి అల్దాస్ జానయ్య చేసిన సూచనకి కాన్సస్ విశ్వవిద్యాలయం అంగీకరించింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఈ.సిహెచ్ విద్యాసాగర్, అధికారులు, పూర్వ ఉపకులపతి డాక్టర్ ఎస్. రఘువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రజా అవసరాల నిమిత్తం అభివృద్ధి పనులు చేయిస్తున్నాం

**రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్**



**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నామని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బుధవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్తాపన చేశారు. 12, 17, 18, 19, 20, 22వ డివిజన్‌లో వివిధ కాలనీల్లో రూ.7.44 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సంరద్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను అధునాతన పద్దతిలో ఆధునీకరించడం జరుగుతుందన్నారు. కోట్లాధి రూపాయలను వెచ్చించి కాలనీలను అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తున్నామన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తు సకాలంలో పనులను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ శరత్‌చంద్ర, మాజీ మేయర్, మాజీ కార్పొరేటర్లు, మాజీ కోఆప్షన్ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, మున్సిపల్ అ్యధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# స్మశాన వాటికకు స్థలము కేటాయించాలని వినతి

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మునుగోడు మండల కేంద్రములో దళితుల (మాదిగ) కులస్తులకు స్మశాన వాటిక లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్మశానం వాటికకు స్థలం కేటాయించాలని కోరుతూ స్థానిక శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి బుధవారం బాబు జగ్జీవన్ రావ్ యూత్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్వాయి జితేందర్ రెడ్డితో కలిసి వినతి పత్రం అందజేశారు..సానుకలంగ స్పందించారు..అధ్యక్షులు దుబ్బ రవి,దుబ్బ విజయభాస్కర్ రెడ్డి,పందుల ఉదయ్,పందుల వెంకన్న, జీడిమెట్ల సునీల్,తీగల రమేష్, యూత్ సభ్యులు పాల్గొన్నారు..

# బీజేపీ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్‌లో తల్లివందనం కార్యక్రమం

**గండిపేట్(క్రైం మిర్రర్):** భారతీయ జనతా పార్టీ రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు సందీప్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో తల్లి వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు. శివరాంపల్లి గ్రామంలో హనుమాన్ దేవాలయం, ఆరాంఘర్ వద్ద మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్, బొక్క బాల్‌రెడ్డి, సత్యనారాయణముదిరాజ్, హరికిషన్‌జి, సోల్కర్‌రెడ్డి, ఎన్.జగన్, శ్రీకాంత్‌రెడ్డి, కోరని క్రాంతి, బాబురావు, బండారి బాలకృష్ణ, రజినికాంత్, మల్లేష్‌చారి, వెంకటేష్, సురేందర్, తిరుమలేష్, రాకేష్‌గౌడ్, యాదయ్య, కవిత, రమాకాంత్, గణేష్, తుంగ, ఇంద్రరెడ్డి, సరితరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, పవన్, శ్రీనివాస్‌రెడ్డి, పి.వంశీ, రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.





# పక్కా ప్రణాళికతో అభివృద్ధి పనులు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలి

**రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జీ, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి**

**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అధికారులు పక్కా ప్రణాళికతో అభివృద్ధి పనులను చేయించాలని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జీ, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని హౌసింగ్ బోర్డు లేక్ వ్యూ కాలనీలో స్థానికుల విజ్ఞప్తి మేరకు బుధవారం జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలాన్ని దష్టిలో ఉంచుకొని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. భూగర్భ డ్రై నేజీ లైన్ పూర్తి ఎత్తున లైన్ లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అదే విధంగా మట్టి రోడ్డు ఉండడంతో వరద నీరు చేరుకోని చాలా అసౌకర్యాంగా బురదమయంగా మారుతుందన్నారు. వెంటనే నూతన సివరేజ్ పై ఎస్టిమేషన్ వేసి నిధులు మంజూరు అయ్యేలా చూడాలన్నారు. నూతన సీసీ రోడ్డు పనులు ప్రణాళిక కూడా రూపొందించాలని ఆయన ఆదేశించారు. నూతన పైపులైన్ మ్యాచ్ అయ్యే విధంగా దానికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ప్రజలకు ఇంకా ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా తన దష్టికి తీసుకురావాలన్నారు. వాటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కారం అయ్యేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి సూపర్‌వైజర్ ప్రసాద్, జీహెచ్ఎంసీ ఏఈ నర్సింహ్మమూర్తి, వర్క్ ఇన్‌స్పెక్టర్ భాను, అడికే జనార్ధన్, ఎన్ను శ్రీనివాస్‌రెడ్డి, మన్మోహన్‌రెడ్డి, నర్సిరెడ్డి, శర్మ, గంగాధర్, అభిషేక్, తలారి చిన్న, కొండల్, శంకర్, మధుసూధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలో వందరోజుల ప్రణాళిక కార్యక్రమం




**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :**కమీషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆదేశముల మేరకు 100 రోజుల ప్రణాళికలో భాగంగా బుధవారం నాడు బడంగ్ పేట్ నగర పాలక సంస్థ పరిధిలో కమిషనర్ పి. సరస్వతి అధ్వర్యంలో 17వ రోజులు భాగంగా మమిడిపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ లో బడి పిల్లలకు ఈజీ రైటింగ్ నిర్వహించడం, స్కూల్ లో తిను ఆహరలను తనిఖీ చేయడం, మరుగు దోడ్ల తనిఖీ చేయడంతో పాటు నగర పాలక సంస్థలో రోడ్ల మధ్యలో ఉన్న గుంతలను జే.సి.బి తో పూడ్చడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏఎంసి శ్యామ్ సుందర్, డి ఈ వెంకన్న, ఆర్వో వెణుగోపాల్ రెడ్డి, మేనేజర్ నగేశ్వరరావు, సానిటరీ ఇన్సెక్టర్ వంకాయల యాదగిర్, మెప్మా శంకర్, ఈ ఈ మౌనిక, వార్డు ఆఫీసర్లు, సానిటేషన్ సిబ్బంది. ఆర్పీలు, ఎస్ హెచ్ జి మహిళలు పోల్గోన్నారు.

# అత్తాపూర్‌లో బీజేపీ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం

**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి అన్నారు. అత్తాపూర్ డివిజన్‌లో చెట్లు నాటు కార్యక్రమం చేపట్టడం జరిగింది. భారత ప్రధాని నరేంద్రమోదీ పిలువు మేరకు అమ్మకు ఒక చెట్టు అనే నినాదంతో బుధవారం ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. డివిజన్ అధ్యక్షులు సులిగే వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నారగూడెం మల్లారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మొక్కలు నాటి నీరుపోశారు. ఆయన మాట్లాడుతూ ప్రజలు విరివిగా మొక్కలను నాటాలన్నారు. ఇంటి పరిసరాలతో పాటు ఖాళీ ప్రదేశాలు, రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలన్నారు. ప్రతి రోజు నీరు పోసి వాటిని పెంచితే రానున్న రోజుల్లో అవి మనకు నీడనిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కొమురయ్య, అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ మోంద్ర సంగీతగౌరీశంకర్, విజయ్‌కుమార్, కిరణ్‌చారి, జయానందరెడ్డి, ఆర్.జగన్, జి.రాజు, పి.వెంకటరెడ్డి, శశికాంత్‌శర్మ, విజయ్, స్వామి, నరేష్, గురుప్రీత్‌సింగ్, యాదగిరిరెడ్డి, ప్రవీణ్, రాంబాబు, ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.



